క్లుప్తంగా

27న హుండీ లెక్కింపు

రాపూరు: పెంచలకోన దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన హుండీ లెక్కింపు జరపనున్నట్లు ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు శ్రీవారి అలంకార మండపంలో హుండీలను లెక్కించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు వెండి, బంగారు ఆభరణాలు ధరించకుండా పంచ, ధోవతి ధరించి, లెక్కింపులో పాల్గొనవచ్చని తెలిపారు.

హుండీ ఆదాయం రూ.1.39 లక్షలు

సూళ్లూరుపేట: పట్టణంలోని మద్వేకంట రామమూర్తి స్వామివారి ఆలయానికి హుండీ కానుకల ద్వారా రూ.1,39,747 ఆదాయం వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం 7 నెలలు 27 రోజులకు ఈ ఆదాయం వచ్చిందని వారు తెలిపారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీడీఓ

సైదాపురం: సుస్థిర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రోగులకు మందుల పంపిణీ

దొరవారిసత్రం: తొగరాముడి పీహెచ్‌సీ పరిధిలోని మొదుగులపాళెంలో శుక్రవారం డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, 104 సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఎన్ఎంఎంఎస్‌కు ముగ్గురి ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్ఎం ధనలక్ష్మి

సూళ్లూరుపేట: పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)నకు ఎంపికయ్యారని ఆ స్కూల్ హెచ్ఎం ధనలక్ష్మి తెలిపారు. ఎస్.హిమహన్సిని, సీహెచ్ యమున, పీ శశిక జాతీయ స్థాయి స్కాలర్ షిప్‌నకు ఎంపికై పాఠశాలకు వన్నె తెచ్చారన్నారు. విద్యార్థినులను ఆమెతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ప్రత్యేక శ్రద్ధ చూపండి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరి

రాపూరు: బరువు, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అసిస్టెంట్ సీడీపీఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. రాపూరు మండలం పులిగిలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు చిరుధాన్యాలు అందిండంతో ఎత్తు, బరువు పెరుగుతారన్నారు. సూపర్‌వైజర్ ధనమ్మ, ఫాతిమా పాల్గొన్నారు.

కార్మికుల రక్తదానం

కోట: మండలంలోని చిట్టేడు జీవీఆర్ ఆక్వా కంపెనీలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పలువురు కార్మికులు పాల్గొని, రక్తదానం చేశారు. జీవీఆర్ సంస్థల వ్యవస్థాపకుడు గ్రంధి వేంకటేశ్వరరరావు జయంతి సందర్భంగా కంపెనీలో పనిచేసే కార్మికులు ముందుగా గ్రంధి వేంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం గూడూరు ఏరియా ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేశారు. కంపెనీ ఎండీ చల్లారావు, జీఎం కృష్ణన్ పాల్గొన్నారు.

నరసయ్య మృతి తీరని లోటు

నాయుడుపేటటౌన్: మండలంలోని పుదూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ అల్లేకూల నరసయ్య(59) మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి అన్నారు. నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించారు. నరసయ్య మృతికి నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారిలో ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఓసూరు అల్లెయ్య, సర్పంచ్ సుమతి తదితరులు ఉన్నారు.

ముగిసిన ఉగాది వేడుకలు



గజవాహనంపై ఊరేగుతున్న మహాలక్ష్మమ్మ

నాయుడుపేటటౌన్: మండలంలోని నరసారెడ్డికండ్రిగలో ఉన్న మహాలక్ష్మమ్మ ఆలయంలో శుక్రవారం కలశ నిమజ్జనం, ప్రత్యేకపూజలతో ఉగాది వేడుకలు ముగిశాయి. గ్రామ యువత ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు రాత్రి అమ్మవారిని గజవాహనంలో ఊరేగించారు. భక్తులు కర్పూరహారతులిచ్చి, దర్శించుకున్నారు.

క్షయ నిర్మూలనకు కృషి చేయండి



వెంకటగిరి: ర్యాలీ చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



పెళ్లకూరులో..

వెంకటగిరి: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి అక్షయ ప్రణతి తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ చేశారు. ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఏటా రూ.కోట్లు వెచ్చించి మందులను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. దీంతో వ్యాధి తీవ్రత గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శశికళ, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు సత్యవేణి, సుధ, మల్లేశ్వరి, లావణ్య పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు ధర్మేంద్ర అన్నారు. రాపూరు మండలం వేపినాపి పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం ర్యాలీ చేసి ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: క్షయ వ్యాధిని కలిసికట్టుగా నిర్మూలిద్దామని డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం దొరవారిసత్రం, తల్లంపాడు గ్రామాల్లో వైద్య సిబ్బంది ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సంపూర్ణమ్మ, ఎంపీహెచ్ఈఓ పద్మావతి, వైద్య సిబ్బంది మైథిలి, కిరణ్ పాల్గొన్నారు.

డాట్స్‌తో టీబీ నివారణ

పెళ్లకూరు: డాట్స్ చికిత్సతో టీబీని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ సుజాత పేర్కొన్నారు. శుక్రవారం పెళ్లకూరు, చెంబేడు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది ర్యాలీలు చేశారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వైద్య సేవలు అందివ్వాలని సూచించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: క్షయవ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని నాయుడుపేట ప్రభుత్వ వైద్యాధికారి నిత్య ప్రశాంతి తెలిపారు. శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ దేశంలో క్షయవ్యాధి నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ప్రవల్లిక, సీహెచ్ఓ శివకుమార్, హెచ్ఈఓ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: క్షయ నివారణకు అందరూ కలసికట్టుగా పని చేయాలని చిల్లకూరు వైద్యాధికారి సయ్యద్ షాలోమ్ అరాఫత్ పిలుపు నిచ్చారు. మండలంలోని చిల్లకూరు, ఉడతావారిపాళెం గ్రామాల్లో వైద్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎవరికైన దగ్గు అప్పుడప్పుడు వస్తున్నట్లు బావిస్తే వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో పర్యవేక్షకులు రవికుమార్, మునిలక్ష్మి, సీహెచ్ఓ పోలమ్మ, ఎస్ఎన్ లక్ష్మి, సలీమా బేగం, గీతా, సుజాత, కామాక్షి, సావిత్రి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: కుల్లూరు, కలువాయి ఆరోగ్యకేంద్రాల పరిధిలో శుక్రవారం క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ రామకుమారి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రియాంక, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దొరవారిసత్రంలో..



కలువాయి: కుల్లూరులో విద్యార్థులు, వైద్యసిబ్బంది మానవహారం



నాయుడుపేటలో..



రాపూరు: వేపినాపిలో..



చిల్లకూరులో..

భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు



షాదీమంజిల్ వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నాయుడుపేటటౌన్: రంజాన్ ఉపవాస దీక్షలను శుక్రవారం నుంచి ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. పట్టణంలోని పలు మసీదులకు రంజాన్ మాసంలో మొదటి రోజు ముస్లింలు అధిక సంఖ్యలో చేరుకుని, ఉపవాసలతో నమాజులు చేశారు. సాయంత్రం మసీదుల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆహ్లలను సేవించి ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం మసీదుల్లో ప్రత్యేక నమాజులు చేశారు. గురువారం రాత్రి నెలవంక కనిపించడంతో ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక జామీయ మసీదు మౌలానా అబుబక్కర్, అమీర్‌షావలీ మసీదు మౌలాన అబ్రాపుల్లా ఆయా మసీదుల మత పెద్దలు రంజాన్ పండుగ ఉపవాస దీక్షల ప్రాముఖ్యత, రంజాన్ నెల పురస్కరించుకుని పాటించాల్సిన నియమాలు, ఫిత్రా, జకాత్ గురించి వివరించారు. అలాగే పట్టణంలోని అన్ని మసీదుల్లో మొదటిరోజున ఇఫ్తార్ విందులో ముస్లిం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేయాలి



మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త గోవిందరాజులు

వెంకటగిరి రూరల్: భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేయాలని, అప్పుడే అధిక దిగుబడులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి గోవిందరాజులు పేర్కొన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం భూసారంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, అధికారులు సూచనల మేరకు భూసార పరీక్షలు చేసి, పంటలు సాగు చేయాలన్నారు. పండ్లతోటల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రాజీవన, ఏడీఏ నాగార్జున సాగర్, ఏఓ సుజాత, శిరీష, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు



అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

చిల్లకూరు: ప్రకృతి వ్యవసాయ విధానంలో చిరుధాన్యాలను సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని ఎస్ఎఫ్ఎల్ఐ సుహర్లత సూచించారు. మండలంలోని కడివేడులోని ఆర్బీకే వద్ద శుక్రవారం రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ఎస్ఎఫ్ఎల్ఐ సుహర్లత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతోనే పంటలు పండిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐసీఆర్పీలు అశోక్, నాగూ ర్, శీనయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

వెంకటగిరిరూరల్: జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద వెంకటగిరి రూరల్ మండలంలో జరుగుతున్న రీసర్వే వేగవంతం చేసి, పక్కాగా నిర్వహించాలని సర్వే బృందానికి గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ పద్మావతి, రెవెన్యూ సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఆర్డీఓ మాట్లాడుతూ నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణ పనుల్లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించేందుకు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. డీకేటీ భూముల లబ్ధిదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని సబ్‌రిజిస్ట్రార్ ద్వారా మార్కెట్ విలువతోపాటు మూడు సంవత్సరాల సేల్స్ రికార్డులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాను తయారు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం



కొత్తపేటలో బాధితులతో మాట్లాడుతున్న అధికారులు

ఓజిలి: విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆర్అండ్‌బీ ఈఈ రామంజునేయులు అన్నారు. మండలంలోని కొత్తపేట, కలివేల్ సెంటర్ తదితర గ్రామాల్లోని రైతులు, ఇళ్ల లబ్ధిదారులతో ఆసియా అభివృద్ధి బ్యాంక్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం మాట్లాడారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ అధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా తిమ్మాజికండ్రిగ, కొత్తపేట, పండ్లూరు మీదుగా ఎన్‌హెచ్-5 హైవే నాయుడుపేట వరకు 9 కిలోమీటర్ల పొడవు, 22.5 వెడల్పు నాలుగు లైన్లు రోడ్డు విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ రోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు నష్టపోయిన వారికి తప్పకుండా నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని తెలిపారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ అధికారి అనీర్‌బన్, ఆర్డీఓ చంద్రముని, ఆర్అండ్‌బీ డీఈ పరమేశ్వరి, ఏఈ చిన్నరాయుడు, ఇండస్ట్రియల్ అధికారులు భార్గవ్, మూర్తి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



వాకాడు: స్థానిక ఇరిగేషన్ అతిథిగృహంలో శుక్రవారం ఏపీ ఉద్యోగుల సంఘం వాకాడు తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వైజీపీ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాకాడు తాలూకా అధ్యక్షుడిగా గాయం శ్రీనివాసులు, కార్యదర్శిగా సుభాషిణి, మరో 16 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాళహస్తి శాఖ కార్యదర్శి శ్రీనాథ్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా సురేంద్రబాబు



కలువాయి: జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా కలువాయి మండల వైద్యాధికారి డాక్టర్ సురేంద్రబాబు ఎన్నికయ్యారు. ఉత్తమ ఏఎన్ఎంగా కలువాయి పీహెచ్‌సీకి చెందిన సుచిత్ర, ఉత్తమ ఆశగా లక్ష్మిని అధికారులు ఎన్నికయ్యారు. క్షయవ్యాధి నివారణ కార్యక్రమంలో వారి కృషికి గుర్తింపుగా వారికి ఈ అవార్డులు ప్రకటించారు. వరల్డ్ టీబీ డేని పురస్కరించుకుని శుక్రవారం నెల్లూరులో వీరికి అవార్డులు అందజేశారు. వారిని వైద్యాధికారులు, సిబ్బంది అభినందించారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

సైదాపురం: పదో తరగతి పరీక్షల్లో హాస్టల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని బీసీ జిల్లా సంక్షేమాధికారి వై వెంకటయ్య కోరారు. స్థానిక బీసీ హాస్టల్‌లో శుక్రవారం జరిగిన సరస్వతీ పూజలో ఆయన పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఏఎస్‌డబ్ల్యూ ప్రసన్న, వార్డెన్లు మస్తానయ్య, నారాయణ, ఉప సర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ కమిటీ నియామకం

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయ కమిటీ నియామకం జరిగినట్లు శుక్రవారం సమాచారం అందింది. గత ఏడాది పాలక మండలి పాలన పూర్తి కావడంతో ఆరు నెలల క్రితం నూతన కమిటీ ఎన్నికకు దరఖాస్తులు ఆహ్వానించారు. పలు కారణాలతో కమిటీ ఎన్నిక ఆలస్యం అయ్యింది. ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు చొరవతో నూతన కమిటీని ఎంపిక చేసినట్లు తెలిసింది. 9 మంది పాలక మండలి సభ్యులు, ఎక్స్‌అఫిషియో సభ్యుడిని ఎంపిక చేసి జాబితాను పంపినట్లు సమాచారం.

పాలిచెర్లలో పోషణ్ పక్వాడ

గూడూరురూరల్: తల్లిదండ్రులు పిల్లలకు శుభ్రమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ రూరల్ సూపర్‌వైజర్ ఎల్.స్వరూపరాణి కోరారు. పాలిచెర్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీసు చంద న, ఏఎన్ఎం కుమారి, అనిత, సుజాత తదితరులు పాల్గొన్నారు

వచ్చే ఎన్నికల్లో విజయం మాదే



నవరత్నాలను సూచిక నమూనాను పరిశీలిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

- ప్రజా సమస్యలు పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం
- వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



బుక్‌లెట్‌ను అందజేసి సంక్షేమం పథకాలను వివరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

డక్కిలి: 2024లో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం ఖాయమని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి చెప్పారు. మండలంలోని వడ్లమోపూరు సచివాలయ పరిధిలో మోపూరు, మోపూరు వెల్లంపల్లె గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్ర భుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత డ క్కిలి మండలం మోపూరుకి విచ్చేసిన రామ్‌కుమార్‌రెడ్డికి మేళతాళాలతో ఘనస్వాగతం పలికా రు. ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటా తిరిగి లబ్ధిదారులకు ఏ కుటుంబం ఎంత లబ్ధి పొందిందో వివరిస్తూ రానున్న రోజుల్లో సీఎం వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరా రు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీ ఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు వివరిస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడిక్కడే పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పలు దిశానిర్దేశం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, ఆయన సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ఆశయాలకు అనుగుణంగా తాను కూడా వెంకటగిరి నియోజకవర్గంలో పని చేసి మంచి అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఉపాధ్యాయులు మెజారిటీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి చింతల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచారం విభాగం జిల్లా అధ్యక్షులు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, బండి రమేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పాదిలేటి దశరథరామిరెడ్డి, మల్లిరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు దండవోలు, నడింపల్లెలో..

మండలంలోని వడ్లమోపూరు సచివాలయ పరిధిలో ఉన్న దండవోలు, నడింపల్లె గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ మండల ఇన్‌చార్జి చింతల శ్రీనివాసులరెడ్డి శుక్రవారం తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): మండలంలో నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేసి, విజయవంతం చేద్దామని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిడిగల్లు సచివాలయంలో శుక్రవారం ఆయన సచివాలయ అధికారులు, వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో ఈ నెల 27, 28వ తేదీల్లో బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు, సిద్ధాగుంట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు వలంటీర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని చెప్పారు. అలాగే ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సమష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూపరాణి, సర్పంచ్ చప్పిడి గాయత్రి, ఎంపీటీసీ సభ్యులు చెలికం రత్నమ్మ, నాయకులు చెలికం దశరథరామిరెడ్డి, కార్తీక్‌రెడ్డి, ఈఓపీఆర్డీ మోహన్‌రాజు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ పూజ



గూడూరు: పూజలో పాల్గొన్న విద్యార్థులు



సూళ్లూరుపేటలో..



వెంకటగిరి రూరల్: వల్లివేడులో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న విద్యార్థులు

గూడూరురూరల్: మండలంలోని నెల్లటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు, ఎగ్జామినేషన్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీహరికోట జెడ్పీ హైస్కూల్‌లో..

సూళ్లూరుపేట: శ్రీహరికోట జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయని విజయలక్ష్మి, పూర్వ విద్యార్థి నరేష్ పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఏడాది స్కూల్ నుంచి మంచి ఉత్తీర్ణత ఫలితాలు తేవాలని విద్యార్థులను కోరారు.

వల్లివేడులో వైభవంగా పూజలు

వెంకటగిరిరూరల్: మండలంలోని వల్లివేడు జెడ్పీ హైస్కూలులో శుక్రవారం సరస్వతీదేవి పూజలు వైభవంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు 9వ బెటాలియన్ సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాఠశాలలో సరస్వతీదేవికి పూజలు చేశారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కిశోరి, ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు రాములు, తిరుపాల్, కృష్ణయ్య, హరిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న ప్రాజెక్ట్ మేనేజర్ సౌరవ్‌సాకేత్

వెంకటగిరి: విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని హునార్ నైపుణ్యం, జీవనోపాధి అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సౌరవ్‌సాకేత్ తెలిపారు. స్థానిక ఉపాధ్యాయనగర్ సమీపంలోని ఆ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాకు 120 మంది హాజరుకాగా గ్రీన్‌టెక్, జెల్‌క్యాప్స్ వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాలకు 80 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'రోటరీ' సేవలు చిరస్మరణీయం



దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ దీపిక, రోటరీ నిర్వాహకులు

నాయుడుపేటటౌన్: స్థానిక రోటరీ క్లబ్ వారు పేదలతో పాటు ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. పట్టణంలోని జనరల్ పాఠశాలలో రోటరీ క్లబ్ వారి సారథ్యంలో శుక్రవారం రాత్రి పారిశుద్ధ్య కార్మికులు, హిందు శ్మశాన వాటికలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త పెసల జయరాజగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ రఫీ, వెంకటకృష్ణారెడ్డి, క్లబ్ కార్యదర్శి రామ్ మోహన్, డాక్టర్ గోపినాథ్, రామచంద్రారెడ్డి, మునగాల కృష్ణారావు, పీడీ ఉదయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.